RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం22
సెప్టెంబర్2025

# కేసిరెడ్డిపల్లిలో బతుకమ్మ సంబరాలు





ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, కేసిరెడ్డిపల్లి గ్రామంలో అమావాస్య ఎంగిలి పువ్వుల బతుకమ్మ సంబరాలు ఇమ్మడి చైతన్య ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. గ్రామ మహిళలు, పిల్లలు ,పెద్దలు ,ప్రతి ఇంటింటి నుంచి బతుకమ్మను తీసుకొని ఒకటేసి పువ్వువేసి చందమామ అంటూ ఆడపడుచుల ఆటపాటల కోలాటాలతో సంబరాలతో చేతుల చప్పట్లతో టపాకాయలతో సంబరాలు అంబరాన్ని అంటాయి. రంగురంగుల బతుకమ్మను తీసుకొని పిల్లల డాన్సులతో ఆనందించారు. ఈ సందర్భంగా ఇమ్మడి చైతన్య ,రాధమ్మ, మౌనిక, కనకలక్ష్మీ, లక్ష్మీ,రూప, సంధ్య, నవనీత,లావణ్య,సరోజన, విజయలక్ష్మి, చంద్రకళ,చంద్రమ్మ తదితర మహిళలు పాల్గొన్నారు.